

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 01, ఫిబ్రవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## రాజీవ్ ట్రోఫీ విజేత

# వీఎం బంజర



- డా.కూరపాటి ప్రదీప్ చైర్మన్‌గా రాజీవ్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ సక్సెస్
- వేడుకలా ముగిసిన 16వ రాజీ క్రికెట్ టోర్నమెంట్
- వారం రోజులుగా ఖమ్మంలో క్రికెట్ ప్రేమికులను అలరించిన హెూరాహెూరీ మ్యాచ్‌లు
- పలువురు ప్రముఖుల సందర్శన
- ఫైనల్‌లో ఖమ్మం అర్బన్, వీఎం బంజర జట్ల మధ్య హెూరాహెూరీ పోరు
- 31పరుగుల తేడాతో వీఎం బంజర విజయం



ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్ ప్రతినిధి

వారం రోజులుగా ఖమ్మం వేదికగా సర్దార్ పటేల్ స్టేడియంలో హెూరాహెూరీగా జరిగిన రాజీవ్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా వీఎం బంజర జట్టు నిలిచింది. బుధవారం సాయంత్రం జరిగిన టోర్నమెంట్ ఫైనల్‌లో వీఎం బంజర, ఖమ్మం అర్బన్ జట్ల మధ్య జరిగింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వీఎం బంజర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 152 పరుగులు చేసింది. అనంతరం 153 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఖమ్మం అర్బన్ జట్టు 121 పరుగులకు ఆలౌట్ అయింది. వీఎం బంజర జట్టు తరపున అత్యధికంగా 54పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన బన్నీకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు, జాతీయ స్థాయిలో పతిష్టాత్మక అవార్డుగా చెప్పుకునే కేతన్ దేశాయ్ యంగ్ లీడర్ అవార్డు గ్రహీత డా.ప్రదీప్‌కుమార్ కూరపాటి చైర్మన్‌గా జరిగిన రాజీవ్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం సాయంత్రం పండుగ వాతావరణంలో ముగిసింది. క్రికెట్ ప్రేమికులకు వారం రోజులుగా కన్నుల పండువగా సాగిన ఈ టోర్నమెంట్‌కు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి క్రికెట్ క్రీడాకారులు తరలి వచ్చారు.



### అలరించిన రాజీవ్ ట్రోఫీ

ఖమ్మం వేదికగా సర్దార్ పటేల్ స్టేడియంలో వారం రోజులుగా జరిగిన రాజీవ్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ డా.ప్రదీప్‌కుమార్ కూరపాటి ఆధ్వర్యంలో జిల్లా ప్రజలను అలరించింది. ప్రతీ రోజూ ఒక నిత్య నూతనంగా అతిథులను క్రికెట్ టోర్నమెంట్‌కు రప్పించారు. క్రీడా కారులను పరిచయం చేసి క్రికెటర్లలో ఉత్సాహం నింపారు. నిపుణులైన క్రీడా నిర్వాహకులను ఏర్పాటుచేసి ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆధ్యంతం క్రీడాస్ఫూర్తితో క్రికెట్ పోటీలను నిర్వహించేలా సారథ్యం వహించిన డా.ప్రదీప్ కుమార్‌కు బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా పలువురు ప్రశంసలు కురిపించారు. ప్రధానంగా డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ ఇప్పటికే పలు జాతీయ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలోనే కాక దేశంలో వివిధ రాష్ట్రాల క్రికెట్ క్రీడాకారులను ఖమ్మం వేదికపైకి తీసుకొచ్చిన ఘనత ఒక్క డా.కూరపాటికే దక్కుతుందన్నారు. తెలంగాణ మహిళా టీ 20 క్రికెట్ అసోసియేషన్‌కు బాధ్యులుగా ఉన్న డా.ప్రదీప్ కుమార్ అనేక మంది అంతర్జాతీయ క్రికెటర్లను ఖమ్మం రప్పించారని కీర్తించారు. రాజీవ్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ పోటీల నిర్వహణ కార్యక్రమానికి అతిథులుగా మానుకొండ రాధాకిషోర్, వడ్డెబోయిన నర్సింహరావు, కమర్తపు మురళి, దొడ్డ అశోక్, తాళ్లూరి హనుమంతరావు, మధు, కొత్తా సీతారాములు, మహ్మద్ జావేద్, నరాల నరేష్, వెంకట్, సలీం, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మతిన్, మహిళా క్రీడాకారులు మమత, నవీన, అంజలి, కృష్ణవేణి, పీడీ సంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో డా.కూరపాటి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన విజేతలకు బహుమతులు అందజేశారు.



# జనవరిలో 103% ఉత్పత్తి

## కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలెం రాజు




**కొత్తగూడెం, జనవరి31(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా 2023-2024 ఆర్థిక సంవత్సరం జనవరి నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 11.19లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.55లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 103% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది అని అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జనవరి వరకు 103.75 లక్షల టన్నులకు గాను 112.88 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 109 శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించామని మరియు రోడ్డు మరియు రైల్ ద్వారా 12.96 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది. అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జనవరి వరకు 128.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అని కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలెం రాజు తెలియజేసారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని కాన్ఫరెన్స్ హాల్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులం దరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగు దరులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవం తంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మాల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు మాల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ 05.02.2024 నుండి 10.02.2024 వరకు ఫస్ట్ షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్ ప్రారంభ సమయాలలో 30 నుండి 40 నిమిషాల సమయ వ్యవధిలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఇప్పటి వరకు 582 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందని, 60 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగిందన్నారు. 10 లక్షల వరకు ఇంటి రుణంపై వడ్డీని కొత్తగూడెం ఏరియా 365 దరఖాస్తులకు గాను 324మంది 2023-24 సంవత్సరమునకు గాను చెల్లింపు చెల్లించడం జరిగిందని ఇంకా 41 మందికి సరైన పత్రాలు సమర్పించినచో చెల్లింపు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది మరియు పదవి విరమణ/బోర్డు మెడికల్ /మరణించిన 169 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ 87 మందికి చెల్లించడం జరిగింది మిగిలిన 84 ఉద్యోగులకు, వారి యొక్క వారసులకు డెపెండెంట్ ఎంప్లాయ్మెంట్ ప్రాసెస్ లో ఉన్నందువలన లేదా క్వార్టర్ కాళీ చేయకపోవడం వలన గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేయలేక పోయామని క్వార్టర్ కాళీ చేసిన వెంటనే గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేస్తామన్నారు. అలాగే సిఎంపిఎఫ్ అమౌంట్ అందరికీ (169) చెల్లించామన్నారు. విడో పెన్షన్ 86 క్లైమ్స్ అన్ని క్లియర్ చేశాము ఎస్ఎల్పి/ఎస్ఎల్ఐ 135 మందికి, టైమ్ రాటెడ్ వేకెన్సీ 26 మందికి క్యాడర్ స్కీమ్ 64 మందికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జీఎం ఎం. షాలెం రాజుతో పాటు ఎస్ఓ టు జీఎం జివి కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి శ్రీ రమేష్, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ డి. రమణ రెడ్డి, డివై పిఎం ఎం. శ్రవణ్ కుమార్, సీనియర్ పిఓ మజ్జి మురళి, సింగరేణి సేవ సమితి కో ఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై ప్రజలకు నమ్మకం పోయింది

- మరోసారి అధికారంలోకి మోడీ ప్రభుత్వం
- రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ విజయం మాదే..
- తెలంగాణ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు
- నల్గొండ, ఖమ్మం ,వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు అవగాహన



**కొత్తగూడెం, జవవరి31(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, వారి పట్ల ప్రజల్లో నమ్మకం పోయిందని మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అధ్యక్షతన నల్గొండ, ఖమ్మం ,వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటేనని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని దానిపై సిబిఐ విచారణ కోరాలని డిమాండ్ చేసారని, కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే లేదని అన్నారు. దీన్ని బట్టి చూస్తే టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ కాపాడే ప్రయత్నం చేస్తుందని అన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఖమ్మం నల్గొండ వరంగల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలవడానికి మంచి వాతావరణం ఉందని అన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. రామ భక్తుల సౌకర్యార్థం అయోధ్య బాలరాముని దర్శించుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం, భారతీయ రైల్వే సంయుక్తంగా ఆస్థా పేరుతో స్పెషల్ ట్రైన్లు ఫిబ్రవరి ఐదు నుండి మార్చి 5 వరకు నడుపుతుందను అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 10 నుండి రాష్ట్రవ్యాప్తంగా విజయ సంకల్ప యాత్ర పేరుతో బస్సు యాత్రలు నిర్వహించి పార్లమెంటు వారిగా ప్రజలను కలుసుకొనున్నట్టు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, అసెంబ్లీ కన్వీనర్లు, కో కన్వీనర్లు వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజేపి గూటికి తాండ్ర వినోద్‌రావు

- ఢిల్లీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో చేరిక
- క్రమశిక్షణ గల సైనికునిగా పనిచేస్తా
- ప్రముఖ సామజిక, పారిశ్రామిక వేత్త, నిర్మాణరంగ ప్రముకుడు తాండ్ర వినోద్ రావు

**కొత్తగూడెం, జనవరి31(కెరటం ప్రతినిధి)**

ప్రముఖ సామజిక వేత్త, పారిశ్రామిక వేత్త, నిర్మాణరంగ ప్రముకుడు తాండ్ర వినోద్ రావు ఢిల్లీలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో జాయిన్ అయినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నరు. అనంతరం తరుణ్ ఛుగ్‌ని, సునీల్ బన్సల్‌ని మర్యాద పూర్వకంగా కలసినారు. వినోద్ రావు గారు ప్రస్తుతం ఏకలవ్య ఫాండేషన్ డైరెక్టర్‌గా, కె.వి.కె మెదక్ చైర్మన్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు కిషన్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, జాతీయ అధ్యక్షులు నడ్డా నాయకత్వంలో, నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, క్రమశిక్షణ గల సైనికునిగా పనిచేస్తాను అని తెలియజేసారు. భవిషత్‌లో పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేస్తానన్నారు.








# శాంటా మారియా విద్యార్థుల ప్రాజెక్టులకు ప్రశంసలు

**- ఐ ఎస్ పీ చేంజ్ మేకర్స్ ప్రోగ్రామ్‌లో గ్రాంట్లు**

**హైదరాబాద్, జనవరి31(కెరటం ప్రతినిధి)**

ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ (ఐ ఎస్ పీ) చేంజ్‌మేకర్స్ ప్రోగ్రామ్‌లో శేరిలింగంపల్లిలోని శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రాజెక్టులు ఉత్తమంగా నిలిచాయి. వీరు సమర్పించిన 'మర్యాదపూర్వక సంభాషణల క్రూసేడ్' , 'ఈట్‌వైజ్' ప్రాజెక్టులు గ్రాంట్లు కూడా పొందాయి. ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ చేంజ్‌మేకర్స్ ప్రోగ్రామ్ అనేది సామాజిక ప్రభావం చూపే కార్యక్రమాలకు అవసరమైన సాధనాలు, పద్ధతులను విద్యార్థులకు ఇస్తుంది. దీంతో విద్యార్థులు సమాజంలోని ఆందోళనలను పరిష్కరించవచ్చు. ఇవి భవిష్యత్తును రూపొందించడంలో కీలకపాత్ర పోషిస్తా యి. ఈ ప్రాజెక్టులో మొదటిది 'మర్యాదపూర్వక సంభాషణల క్రూసేడ్' అనే ప్రాజెక్టు. ఇది సురక్షితమైన, గౌరవప్రదమైన ఆన్‌లైన్ వాతావరణాన్ని పెంపొం దించడం లక్ష్యంగా చేసుకుంది. అనుచిత భాషను ఎదుర్కోవడం, సానుకూల మౌఖిక ప్రవర్తనను ప్రోత్సహించడం దీని ఉద్దేశం. ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేయడం, ఆన్‌లైన్ గైడ్‌లు, వెబ్‌నార్లు వంటి విద్యాపరమైన విషయాలను రూపొందించడం, ఏఐ ఆధారిత కంటెంట్ ఫిల్టర్‌లను అమలు చేయడం, అభ్యంతరకరమైన కంటెంట్ కు రిపోర్టింగ్ మెకానిజమ్‌ను అభివృద్ధి చేయడం ద్వారా దీనిని సాధించాలని ఆలోచిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లలో ఆన్‌లైన్ కమ్యూనికేషన్ ప్రాముఖ్యతపై అవగాహన పెంచే ప్రచారం కూడా ఉంది.

# నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

- జిల్లాలో 61 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- పరీక్షలంటే ఒత్తిడి, భయం వంటి ఫోబియాను వీడాలి
- పర్యవేక్షణకు ముగ్గురు సభ్యులతో జిల్లా పరీక్షల కమిటీ
- విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలు చేరుకోవాలి
- పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- కలెక్టర్ డా.ప్రియాంక అల



**కొత్తగూడెం, జనవరి31(కెరటం ప్రతినిధి)**

ఫిబ్రవరి 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో పాటు ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 1వ తేది నుండి 15వ తేదీ వరకు జరుగనున్న ప్రాక్టికల్ పరీక్షలు ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయం త్రం 5 గంటల వరకు జరుగుతాయని చెప్పా రు. ప్రాక్టికల్ పరీక్షలు నిర్వాహణకు జిల్లాలో 61 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పరీక్షలు నిర్వహణ తీరు పర్యవేక్షణకు ముగ్గురు సభ్యులతో జిల్లా పరీక్షల కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటిలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనా రాణి కన్వీనర్ గాను, మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్డీ యూసఫ్, అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పనిచేయుచున్న సుధాకర్ రెడ్డి సభ్యులుగా ఉన్నట్లు ఆమె తెలిపారు. మొదటి సంవత్సరం లో 2433 మంది ఒకేషనల్ విద్యార్థులు, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు 5893 మంది, అలాగే రెండవ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు 1935 మంది హాజరవుతున్నట్లు చెప్పారు. ఇంటర్ మొదటి సంవత్సరం అన్ని గ్రూపుల విద్యార్థులకు 16వ తేదీన ఆంగ్లంలో ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని ఆమె చెప్పారు. విద్యార్థులు చదివే కళాశాలల్లోనే ఆంగ్ల ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని, విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించడం, చదివించడం లాంటివి ఉంటాయని చెప్పారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్షను ఫిబ్రవరి 19న ఉదయం 10 గం.ల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు చదివే కళాశాలల్లోనే ఇవి ఉంటాయి.

2023-24 విద్యా సంవత్సరానికంటే ముందు ఇంటర్‌లో చేరిన పాత విద్యార్థులకు నైతికత, మానవీయ విలువల పరీక్ష ఫిబ్రవరి 17వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుపుతారని చెప్పారు. విద్యార్థులు చదువుతున్న కళాశాలల్లోనే నిర్వహిస్తామన్నారు. పరిక్షలంటే ఒత్తిడి, భయం వంటి ఫోబియా ఉన్న ఉంటే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన 14416 లేదా 1800914416 అనే టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి మానసిక నిపుణుల సలహాలు, సూచనలు తీసుకునే సౌలభ్యం ప్రభుత్వం కల్పించినట్లు ఆమె చెప్పారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇది పనిచే స్తుందని, రోజంతా సైకియాట్రిస్టు అందుబాటులో ఉంటారని, విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తారని చెప్పారు. పరీక్షలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయపు సిబ్బంది బిక్షం 9704661714, శివ కుమార్ 9346913069 నంబర్లుకు కాల్ చేయొచ్చునని చెప్పారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలు చేరుకోవాలని ఆమె సూచించారు. రవాణాకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని పంచా యతీ, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు.



## కోర్టు వివాదంలో ఉన్న స్థలం పరిశీలించిన ఆర్డీఓ

**కొత్తగూడెం, జనవరి31(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలంలోని నందా తండా గ్రామపంచాయతీ పరిధిలో గల వివాద స్థలం కర్రీ కోటేశ్వరరావు, మాలోతి శ్రీను ఇద్దరి మధ్య వివాదంలో ఉన్న స్థలంకు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు విచారణలో ఉన్న డబ్ల్యూపి నెం. 5716/2013, 7106/ 2014 కర్రీ కోటేశ్వరరావు, మలోత్ శ్రీను, కె అన్నపూర్ణ, మర్రిపాటి వెంకట నరసింహారావు మొదలగు వారి సంబంధించిన 14 ఎకరాలు 8 గంటల వివాద స్థలం నందు హైకోర్టులో వ్యాజం నడుస్తున్నందున ఇటీవల జిల్లా కలెక్టర్‌ని స్వయంగా హాజరు కావాల్సిందిగా హైకోర్టు వారు ఆదేశించిన నేపథ్యంలో కలెక్టర్ ఇటు కేసుని స్వయంగా హాజరైనారు. హైకోర్టు జడ్జి కలెక్టర్‌ని స్వయంగా అట్టి కేసుని స్వయంగా పరిశీలన చేసి ఆ సంక్షిప్త నివేదికను సమర్పించాలని కోరడంతో దానిలో భాగంగా జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం వారు జిల్లా పంచా యతీ అధికారి భద్రాద్రి కొత్తగూడెం, రెవెన్యూ డివిజన్ అధికారిని కొత్తగూడెం అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి ల్యాండ్స్ అండ్ సర్వే డిపార్ట్మెంట్ వారు తాసిల్దార్ చుంచుపల్లి వారిని సంయుక్తంగా అట్టి ప్రదేశాన్ని సందర్శించి సంక్షిప్తంగా నివేదికను సమ ర్పించవలసినదిగా ఆదేశించారు. ఈ నేప థ్యంలో అట్టి స్థలమునకు రెవెన్యూ డివిజన్ అధికారిని శిరీష నేతృత్వంలో తాసిల్దార్ చుంచుపల్లి పీ కృష్ణ అసిస్టెంట్ డైరెక్టర్ కుసుమ ల్యాండ్, సర్వే డిపార్ట్మెంట్ వారు మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనా రాయణ, సర్వేయర్, ఆర్ఐ గనియ, పంచాయతీ కార్యదర్శులు నందా తండా జే.రవికుమార్, సత్యనారాయణ, మదార్, బాష, ఎన్‌సీహెచ్ రఘు, డి హనుమం తరావు కె కార్తిక్ అందరు కూడా అట్టి ప్రదేశాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించి రేపటి నుంచి ఇంటింటి ల్యాండ్ సర్వే నెంబర్ ప్రకారం ఇంటింటికి తిరుగుతూ రేపు మొత్తం సర్వే కార్యక్రమం చేపట్టే కార్యక్రమం జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అంద రు కూడా అధిక సంఖ్యలో పాల్గొని పలు వివారాలు ఇచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి భద్రాద్రి కొత్తగూడెం, డివిజనల్ పంచాయతీ అధికారి కొత్తగూడెం రాజీవ్ కుమార్ ఆదేశానుసారం ఎంపిఓ, పంచా యతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్లు, గుమస్తాలు ఇంటింటి సర్వేకి పూనుకున్నారు.




